క్లుప్తంగా

ప్రాణయోగ ఆశ్రమంలో కంచి పీఠాధిపతి



భక్తులను ఆశీర్వదిస్తున్న శ్రీవిజయేంద్ర సరస్వతి

రామచంద్రాపురం: మండలంలోని శ్రీప్రాణయోగ ఆశ్రమాన్ని కంచి కామకోటి పీఠాధిపతి శ్రీవిజయేంద్ర సరస్వతి స్వామిజీ మంగళవారం రాత్రి తన శిష్య బృందంతో కలసి సందర్శించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు కైలాస గురూజీ శిష్య బృందం స్వామిజీకి పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం కైలాస స్వామి మాట్లాడుతూ..ఆశ్రమంలో ప్రత్యేక పూజల నేపథ్యంలో కంచి పీఠాధిపతి విచ్చేసినట్లు తెలిపారు. స్వామీజీ ఐదు రోజుల పాటు ఆశ్రమంలో ఉంటారని చెప్పారు. అనంతరం పెద్ద ఎత్తున భక్తులు శ్రీవిజయేంద్ర సరస్వతి స్వామీజీ ఆశీస్సులు పొందారు.

నేటి నుంచి వారాహి అమ్మవారి నవరాత్రులు



ఉత్సవాల బుక్‌లెట్లను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

చంద్రగిరి: మండలంలో రాయలచెరువు సమీపంలోని శ్రీశక్తి పీఠంలో శ్రీవారాహి అమ్మవారి నవరాత్రుల ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాలకు సంబంధించిన సమాచార బుక్‌లెట్లను బుధవారం ఆవిష్కరించి నిర్వాహకులు మాట్లాడారు. ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. గురువారం గణపతిపూజ, కలశస్థాపన, మహాసంకల్పం, మాతృకాపూజ, వారాహి మహా యంత్రపూజ నిర్వహించిన అనంతరం అమ్మవారు శ్రీ ఆదివారాహీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమివ్వనున్నట్లు తెలిపారు. 27 నుంచి జూలై 4వ తేదీ వరకు రోజూ నిర్వహించే వివిధ హోమాల గురించి తెలియజేశారు. భక్తులు ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటింటా చెత్త సేకరణ పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న అధికారులు

తిరుపతి రూరల్: గ్రామ పంచాయతీల్లో ఇంటింటా చెత్త సేకరణ పనులను బుధవారం చిగురువాడ పంచాయతీలో డివిజనల్ పంచాయతీ అధికారి సురేష్‌నాయుడు, డిప్యూటీ ఎంపీడీఓ దయాసాగర్ పరిశీలించారు. మహిళలతో మాట్లాడారు. రోజూ చెత్త సేకరణకు పారిశుద్ధ్య కార్మికులు ఇంటి వద్దకు వస్తున్నారా..? ప్రతి నెలా మీరు ఏమైనా డబ్బులు ఇస్తున్నారా..? అన్న వివరాలను ఆరా తీశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి లక్ష్మీదేవితో చెత్త సేకరణ పరంగా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

● విస్తృత స్థాయి సమావేశంలో..



తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో బుధవారం నిర్వహించిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న పార్టీ తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి - తాడేపల్లి

స్కూళ్లలో ఆహ్లాదకర వాతావరణం, చక్కని తరగతులు ముఖ్యం. వీటికి తోడు మెరుగైన విద్యాబోధన, పిల్లలకు పౌష్టికాహారం..ఆటపాటలతో బోధన..ఇత్యాది వాటికి ప్రాధాన్యత ఇవ్వడంతో గత వైఎస్సార్ సీపీ హయాంలో స్కూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు బలోపేతమయ్యాయి. తల్లిదండ్రులు ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్ల మోజు వీడి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ స్కూళ్లల్లో చేర్చారు. దీంతో అప్పట్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ప్రస్తుతం కూటమి పాలనలో పరిస్థితులు దీనికి భిన్నంగా కనిపిస్తున్నాయి.

తిరుపతిలోని అంగన్‌వాడీ స్కూళ్లు





లేదు వాసి..అంతా నాసి

- నాణ్యత లేని సరుకులతోనే తంటాలు
- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న గర్భిణీలు, బాలింతలు

తిరుపతి అర్బన్ సమాచారం

అంగన్‌వాడీ మెయిన్ సెంటర్లు	- 115
మినీ సెంటర్లు	- 6
మొత్తం సెంటర్లు	- 121
వర్కర్లు(టీచర్లు)	- 119
హెల్పర్లు	- 113
గర్భిణులు	- 1922
బాలింతలు	- 1684
పిల్లలు	- 2865

తిరుపతి అర్బన్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అటు ప్రభుత్వ స్కూళ్లు, ఇటు అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి పెద్దగా ప్రాధాన్యత ఇవ్వలేదు. ఏడాది పాలనలో మొదటి ఆరు నెలలు కందిపప్పును అంగన్‌వాడీ కేంద్రాలకు ఇవ్వలేదు. ప్రశ్నిస్తే వాటి ధర ఎక్కువ ఉండడంతోనే తగ్గించి పంపినట్లు పలువురు అధికారులు సమాధానం ఇచ్చారు. ఆ తర్వాత ఆరు నెలలుగా నాసిరకం కందిపప్పుతోపాటు ఇతర సరుకులను పంపుతుండడంతో ఆ ప్రభావం కేంద్రాలపై చూపింది. పిల్లలకు పౌష్టికాహారాన్ని ఇవ్వాల్సి ఉండగా నాసిరకం సరుకులు ఇవ్వడంతో అనారోగ్యం బారిన పడతారనే ఆందోళన చిన్నారుల తల్లిదండ్రులను వేధిస్తోంది. బాలింతలు, గర్భిణులు సైతం అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఓ వైపు ప్రభుత్వం శ్రద్ధ చూపకపోవడం...మరోవైపు అధికారులు పర్యవేక్షణ లోపించడంతో ఇలాంటి పరిస్థితులు చోటుచేసుంటున్నాయని పలువురు మండిపడుతున్నారు. ఇటీవల శ్రీకాళహస్తిలో చోటుచేసుకున్న ఉదంతాన్ని గుర్తు చేస్తున్నారు.

ప్రత్యేక దృష్టి పెడుతున్నాం

అంగన్‌వాడీ పాఠశాలలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. ఎప్పటికప్పుడు లోటుపాట్లు సవరిస్తున్నాం. పిల్లల సంఖ్య తగ్గలేదు. పెంచడానికి కృషి చేస్తున్నాం. నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నాం. బియ్యం, కందిపప్పుతోపాటు ఇతర సరుకులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం

-సుధారాణి, తిరుపతి సీడీపీఓ

నోటీస్ బోర్డు

- శ్రీవారి సాక్షాత్కార వైభవోత్సవాల నేపథ్యంలో శ్రీనివాస మంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం.
- 28న శనివారం తిరుమల శ్రీవారి ఆలయ అంగప్రదక్షిణ కోసం సేవా టిక్కెట్లు ఈ-డిప్ రిజిస్ట్రేషన్ ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు.
- శ్రీవారిమెట్టు నడక మార్గంలో వెళ్లే తిరుమలకు వెళ్లే భక్తులకు తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, అలిపిరి వద్దనున్న భూదేవి కాంప్లెక్‌లో మధ్యాహ్నం 3.30 నుంచి 4 గంటల వరకు శ్రీవారి ఉచిత దర్శనం టోకెన్లు పంపిణీ.

'మాదక ద్రవ్యాల జోలికెళ్లకండి'

తిరుపతి సిటీ: మాదక ద్రవ్యాల దుర్వినియోగం, వాటి పర్యవసానాలు, అక్రమ రవాణాపై బుధవారం ఎస్‌జీఎస్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పద్మావతి మహిళా వర్సిటీ మహిళా అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కే.రాణి మాదక ద్రవ్యాల వ్యసనాలు, వాటి వలన కలిగే దుష్పరిమాణాలపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ బి. సత్యనారాయణ, వైస్ ప్రిన్సిపల్ పరమేశ్వర్, నోడల్ ఆఫీసర్ సులోచన రాణి, మహిళా యూనివర్సిటీ అధ్యయన కేంద్రం డాక్టర్ ఎం.ఇంద్రాణి, ప్రీతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

రుయాకు విరాళంగా వీల్ ఛైర్లు



వీల్‌ఛైర్లను అందజేస్తున్న దాతలు

తిరుపతి తుడా: లక్సీస్ చారిటబుల్ ట్రస్ట్‌కు చెందిన సాయిరామ్, కే.త్రిపుర రుయాస్పత్రికి సుమారు రూ.80వేల విలువైన 8 వీల్‌ఛైర్లు, రెండు స్ట్రెక్చర్లను బుధవారం విరాళంగా ఇచ్చారు. రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రాధ, వైద్యాధికారులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఎమర్జెన్సీని తలపిస్తున్న మోదీ పాలన



మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు రమాదేవి

తిరుపతి కల్చరల్: దేశంలో ప్రస్తుతం మోదీ పాలన నాటి ఎమర్జెన్సీని తలపిస్తోందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి పేర్కొన్నారు. «అత్యవసర పరిస్థితులు నాడు–నేడు» అనే అంశంపై బుధవారం సాయంత్రం యశోదనగర్‌లోని వేమన విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రమాదేవి, నాటి ఎమర్జెన్సీలో అరెస్ట్ అయిన శైలకుమార్, సీనియర్ పాత్రికేయుడు రాఘవ ప్రసంగించారు. 50 ఏళ్ల క్రితం దేశంలో ఎమర్జెన్సీ రోజున అర్ధరాత్రి దేశంలో ప్రతిపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలు లక్షా 13 వేల మందిని ప్రభుత్వం అరెస్ట్ చేసిందని, ఇందులో కార్మిక యూనియన్ల నేతలు ,విద్యార్థి నేతలు ఎక్కువగా ఉన్నారన్నారు. ఎమర్జెన్సీ రాజ్యాంగంపై నల్లని మచ్చ అని నరేంద్రమోదీ వ్యాఖ్యానించారని, నాటి చీకటి పాలన కంటే మరింత ప్రమాదకరమైన పరిస్థితి మోదీ పాలనలో కనిపిస్తోందన్నారు. ప్రస్తుత బీజేపీ పాలనలో పదేళ్ల విచారణ లేని నిర్బంధించే పరిస్థితి దాపురించిందని ప్రొఫెసర్ సాయిబాబా ఉదంతాన్ని ఉటంకించారు. రాజకీయాల ప్రాతిపదికన పరమత ద్వేషాన్ని రెచ్చగొట్టడం, సాటి పౌరుల్ని పరాయివారుగా పాలకులే చిత్రిస్తుండటం దుర్మార్గమని నిరసించారు. పరమత సహనం కోరే వారిని మన దేశం నుంచి పాకిస్తాన్ పంపాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చెప్పే స్థాయికి వచ్చిందంటే మనం ఎటు వైపు వెళుతున్నామో గమనించాలన్నారు. ఇప్పుడు మతోన్మాద బీజేపీ దుష్టపాలనను తిప్పికొట్టడమే 50 ఏళ్ల ఎమర్జెన్సీ వ్యతిరేక పోరాటం మనకిచ్చే స్ఫూర్తి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నేతలు వందవాసి నాగరాజు, కందారపు మురళి, సుబ్రమణ్యం, సాయిలక్ష్మి, ఆర్.లక్ష్మి, వేణుగోపాల్, మాధవ్, చిన్న, బుజ్జి, బాలసుబ్రమణ్యం, జయంతి, దామోదరం, వెంకటరమణ, ఆమ్ ఆద్మీ నేత నగేష్, జన విజ్ఞాన వేదిక నేత రెడ్డెప్ప పాల్గొన్నారు.

'ఎమర్జెన్సీ'తో ప్రజాస్వామ్యంపై దాడి

●ఇందిరాగాంధీ పాలనను విమర్శించిన ఎంపీ అపరాజిత సారంగి



ఫొటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న ఎంపీ, బీజేపీ కేరళ రాష్ట్ర కో-ఇన్‌చార్జ్ అపరాజిత సారంగి

తిరుపతి గాంధీ రోడ్డు: దేశంలో ఎమర్జెన్సీ విధించి అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ ప్రజాస్వామ్యంపై అతి పెద్ద దాడి చేశారని, దేశాన్ని చీకట్లోకి నెట్టివేసిన ఆ రోజులను ఎవరూ మరచిపోరని ఎంపీ, బీజేపీ కేరళ రాష్ట్ర కో-ఇన్‌చార్జ్ అపరాజిత సారంగి అన్నారు. ఎమర్జెన్సీ ఉదంతానికి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం తిరుపతిలోని ఓ హోటల్లో మేధావుల సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆమె మాట్లాడారు. 1975 జూన్ 25న భారతదేశంలో అప్పటి పీఎం ఇందిరాగాంధీ అత్యవసర పరిస్థితి విధించి అన్ని ప్రాథమిక హక్కులను హరించారని, ప్రెస్‌పై సెన్సార్ విధించారని, ప్రతిపక్ష నాయకులను జైళ్లలో బంధించి నిరంకుశంగా ఇందిరాగాంధీ పాలన చేశారన్నారు. దీతో భారతదేశం చీకటిలో వెళ్లిందని పేర్కొన్నారు. అనంతరం ఎమర్జెన్సీ ఉదంతానికి సంబంధించి ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు గుండాల గోపీనాథ్, సామంచి శ్రీనివాస్, భాను ప్రకాష్‌రెడ్డి, ముని సుబ్రహ్మణ్యం, కోలా ఆనంద్, తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, మల్లారపు రవి, ప్రసాద్, గవ్వల అశోక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మెతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచుదాం

●అఖిల పక్ష సమావేశంలో కార్మిక సంఘాల నేతలు పిలుపు



మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం

తిరుపతి కల్చరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జూలై 9న దేశవ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెతో బీజేపీ, కూటమి ప్రభుత్వాల మెడలు వంచాలని కార్మిక సంఘాలు, వివిధ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. బుధవారం నారాయణపురంలోని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.హరికృష్ణ, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.వెంకయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బాలసుబ్రమణ్యం, సీపీఎం నేత వేణుగోపాల్, సీపీఐ నేత చంద్రశేఖర్‌రెడ్డి, ఏఐటీయూసీ నేత ఎన్‌డీ.రవి, కాంగ్రెస్ పార్టీ నేత మాంగాటి గోపాల్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ నేత లోకేష్, ఆమ్ ఆద్మీ పార్టీ నగేష్ , ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ విజయ్‌కుమార్ ప్రసంగించారు. దేశంలో కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా పాలకులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం తీరును కూడా ఎండగట్టాలన్నారు. జూలై 6న తిరుపతిలో కార్మిక సంఘాల స్కూటర్ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ వెంకటరత్నం, ఐఎఫ్‌టీయూ నేతలు కృష్ణమూర్తి, జాకీర్, అంగన్‌వాడీ నేతలు సుజాత, గంగాదేవి, వెంకటేష్, శివ, సురేష్, రమేష్ పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందివ్వడంలో ప్రభుత్వం విఫలం

-స్కావెంజర్స్ కాలనీ పీహెచ్‌సీ సమస్యలపై సీపీఎం విమర్శ



పీహెచ్‌సీలో సమస్యలపై ఆరా తీస్తున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు రమాదేవి

తిరుపతి తుడా: లీలామహల్ వద్ద ఉన్న స్కావెంజర్స్ కాలనీలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డీ.రమాదేవి డిమాండ్ చేశారు. బుధవారం ఆమె స్థానిక సీపీఎం నేతలతో కలసి పీహెచ్‌సీని పరిశీలించారు. పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రభుత్వ విఫలమైందన్నారు. హాస్పిటల్‌లో క్లీనింగ్ చేసే పారిశుద్ధ్య కార్మికురాలు చనిపోతే తిరిగి ఆ స్థానంలో 4 నెలలుగా ఎవరినీ నియమించకపోవడం దారుణమన్నారు. ఏఎన్‌ఎంలు, డాక్టర్లు, ల్యాబ్ అసిటెంట్లు, పారిశుధ్య పనులు చేసుకోవాల్సిన పరిస్థితి కలిగిందని మండిపడ్డారు. ఇన్ పేషెంట్లకు సౌకర్యాలు లేవని, ఇద్దరు డాక్టర్లకు బదులు ఒక్కరే ఉన్నారని, ఆ డాక్టర్ కూడా అందుబాటులో లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సు కొరత ఉందని, అయినా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా ఇక్కడి సమస్యలను పరిష్కరించి, మెరుగైన వైద్య సేవలందించే దిశగా డీఎంఅండ్‌హెచ్‌ఓ చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు టీ.సుబ్రమణ్యం, కే.వేణుగోపాల్, పీ.సాయి లక్ష్మి, పీ.బుజ్జి, ఎం.నరేంద్ర, ఎం.జయంతి, ఎం.రాజు తదితరులు పాల్గొన్నారు.

అలిపిరి వద్ద వాహనాల తనిఖీ

-హెల్మెట్ లేని మోటార్ సైక్లిస్టులకు రూ.80వేల జరిమానా

తిరుపతి మంగళం: మోటారు బైక్‌లు నడిపేటప్పుడు విధిగా హెల్మెట్లు ధరించాలని, ప్రాణరక్షణకు అవి ఉపయోగపడుతాయని తిరుపతి జిల్లా రవాణాశాఖాధికారి కొర్రపాటి మురళీమోహన్ అన్నారు. అలిపిరి టోల్‌గేట్ వద్ద బుధవారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరావు, అతికానాజ్, అంజనేయవర్మ, తిరుమల ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్ వాహనాల తనిఖీ నిర్వహించారు. 85 మంది హెల్మెట్ లేకుండా బైక్స్ నడుపుతున్నట్లు గుర్తించి వారికి రూ.80వేలు జరిమానా విధించారు. రోడ్డు భద్రత విషయంలో ప్రమాదాలపై ఎన్నోసార్లు వాహనదారులకు అవగాహన కల్పించినా మార్పు రావడం లేదన్నారు. హెల్మెట్ ధారణ ఆవశ్యకత గుర్తెరగాలని హితవు పలికారు.

మామిడి రైతులకు గిట్టుబాటేదీ..?

పాకాల: రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని దామలచెరువు మ్యాంగోనగర్‌ను, ర్యాంపులను సీపీఎం నాయకులు సందర్శించారు.. అక్కడ మామిడి రైతులు పడుతున్న కష్టాలను పరిశీలించారు. గత ఏడాది రూ.25 నుంచి రూ.75 వరకు ధర పలికిందని, ఈ ఏడాది కనీసం కేజీకి రూ.2, రూ.3 కూడా పలకడం లేదని, దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి మధుసూదన్‌రావు, నాయకులు ప్రసాద్, లక్ష్మయ్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విద్యార్థుల అరెస్టు

తిరుపతి క్రైమ్: ఇతరుల పేరుతో పరీక్షలు రాయడానికి తిరుపతికి వచ్చిన ఇద్దరు వ్యక్తులను ప్రత్యేక పోలీసు బృందం బుధవారం అరెస్టు చేసింది. నగరంలోని సాయినగర్ సమీపంలోని ఓ హోటల్‌లో ప్రత్యేక పోలీసు బృందం తనిఖీలు నిర్వహించింది. అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని విచారించింది. వారు హైదరాబాద్ నుంచి తిరుపతికి వచ్చారని, వేరే వారి పేరుతో ఆన్‌లైన్ పోటీ పరీక్షలు రాయడానికి ఏర్పాట్లు చేసుకున్నట్లు అనుమానంతో వారిని అదుపులోకి తీసుకుంది. నిందితుల నుంచి నకిలీ ఆధార్ కార్డులు, సెల్‌ఫోన్లు, ఇతర డిజిటల్ పరికరాలు స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు ప్రత్యేక పోలీసు బృందం దర్యాప్తు చేస్తోంది.

కర్ణాటక మద్యం పట్టివేత

తిరుపతి క్రైమ్ : తిరుపతిలో కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తిని ఈస్ట్ పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. చంద్రగిరి మండలం ఐతేపల్లెకు చెందిన బెల్లంకొండ షేక్ హస్మత్ ఉల్లా బుధవారం మధ్యాహ్నం తిరుపతిలోని చింతల చేను సమీపంలో ఉండగా అనుమానంతో ఈస్ట్ పోలీసులు తనిఖీ చేశారు. నిందితుడి వద్ద కర్ణాటకకు చెందిన 10 టెట్రా మద్యం ప్యాకెట్లు ఉన్నాయి. బహిరంగంగా విక్రయించేందుకు మద్యం ప్యాకెట్లు తన వద్ద ఉంచుకున్నట్లు తెలుసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎస్‌జీ హేమాద్రి తెలిపారు.

ముత్యాలమ్మ జాతర

తిరుపతి మంగళం: మంగళం తిరుమలనగర్ పంచాయతీ కేంద్రంలో బుధవారం ముత్యాలమ్మ జాతర వేడుకగా నిర్వహించారు. పంచాయతీ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్, చంద్రగిరి నియోజకవర్గ పీఈసీ ఇన్‌చార్జ్ గుండ్రాజు శివశంకర్‌రాజు, ఎంపీటీసీ శ్రావణ్‌కుమార్, పంచాయతీ అధ్యక్షులు తిరుమల రమేష్, పార్టీ నాయకులు తుంటి సుధాయాదవ్, వార్డు మెంబర్లు దయాకర్, చంద్రమ్మతో పాటు పార్టీ నాయకులు, స్థానికులు అమ్మవారికి విశేష పూజలు చేశారు. మొక్కులు చెల్లించారు.



పూజలు చేస్తున్న శివశంకర్‌రాజు, రమేష్

కలెక్టర్‌ను కలిసిన కొత్త అధికారులు





కలెక్టర్‌ను కలిసిన డాక్టర్ శైలజ , తిరుపతి అర్బన్ తహసీల్దార్ సురేష్‌బాబు

తిరుపతి అర్బన్: జిల్లా అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ శైలజ, తిరుపతి అర్బన్ తహసీల్దార్‌గా సురేష్‌బాబు బాధ్యతలు స్వీకరించిన అనంతరం బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందజేశారు. బాధ్యతతో విధులు నిర్వర్తించాలని కలెక్టర్ వారిని ఆదేశించారు.

నేటి నుంచి స్విమ్స్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు



మాట్లాడుతున్న గౌరవాధ్యక్షుడు కందారపు మురళి

తిరుపతి తుడా: స్విమ్స్ యాజమాన్యం తమపై అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ గురువారం నుంచి రిలే నిరాహార దీక్షలకు పూనుకోవాల ని కార్మిక సంఘాలు నిర్ణయించాయి. స్విమ్స్ లో బుధవారం స్విమ్స్ ఉద్యోగ కార్మిక సంఘాల సర్వసభ్య సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నా రు. గౌరవాధ్యక్షులు కందారపు మురళి మాట్లాడారు. ఏడాదిన్నర కాలంగా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని పలుమార్లు ఒప్పందాలను కుదుర్చుకున్నా టీటీడీ, స్విమ్స్ యాజమాన్యాలు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నాయని మండిపడ్డారు. వాస్తవానికి ఈ నెల 18 నుంచి సమ్మె చేయాల్సి ఉన్నప్పటికీ మరో వారం సమయమివ్వాలని యాజమాన్యం విజ్ఞప్తిని కార్మిక శాఖ అధికారుల సమక్షంలో అంగీకరించామని చెప్పారు. వారం గడచినా పరిస్థితిలో మార్పు లేకపోవడంతో గురువారం నుంచి విధులు నిర్వహిస్తూనే రిలే నిరాహార దీక్షలు చేస్తామన్నారు.

THE TIRUPATI CO-OP BANK LTD., TIRUPATI

BALANCE SHEET AS AT 31st MARCH 2025

Third Schedule (See Sec.29) of B.R.Act, 1949

		(Rs. In lakhs)
	As at 31.03.2025	As at 31.03.2024
CAPITAL AND LIABILITIES:		
CAPITAL	1117.66	1,108.66
RESERVES AND SURPLUS	5765.96	5,429.53
DEPOSITS	27761.96	29,461.78
BORROWINGS	-	-
OTHER LIABILITIES AND PROVISIONS	2734.53	2,426.82
TOTAL	37380.10	38,426.79
ASSETS:		
CASH AND BALANCES WITH RBI	80.84	47.01
BALANCES WITH BANKS AND MONEY AT CALL AND SHORT NOTICE	4213.81	5,012.75
INVESTMENTS	7893.31	9,353.17
ADVANCES	23710.68	22,554.57
FIXED ASSETS	231.51	227.15
OTHER ASSETS	1249.95	1,232.14
TOTAL:	37380.10	38,426.79
CONTINGENT LIABILITIES		
BILLS FOR COLLECTION	0	4,680.00

PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31st MARCH 2025

S.No.	PARTICULARS	As at 31.03.2025	(Rs. In lakhs) As at 31.03.2024
1	**INCOME**		
	INTEREST EARNED	3669.04	3,768.00
	OTHER INCOME	28.32	91.73
	TOTAL	3697.36	3,859.73
2	**EXPENDITURE**		
	INTEREST EXPENDED	1982.93	1,639.82
	PAYMENT TO AND PROVISION FOR EMPLOYEES	578.56	594.50
	OTHER OPERATING EXPENSES	307.87	360.78
	LOSS ON SALE OF INVESTMENTS		
	TOTAL	2869.36	2,595.10
3	**PROFIT**		
	OPERATING PROFIT	828.00	1,264.63
	Provisions for Standard Assets	-	-
	Provision for NPA / Doubtful Assets	200.00	500.00
	PROFIT BEFORE TAX	628.00	764.63
	Provision for Taxation:	-	-
	i.Advance tax Paid	176.50	265.54
	ii.Deferred Tax (Liability reveresed)		
	iii.Tax Paid for Earlier Year		-
	iv.Provision for Branch Adj	12.06	-
	iv.TDS paid in investments		
	v. Interest Suspence A/c on Migration		1.76
4	**NET PROFIT FOR THE YEAR**	439.44	497.33
	Profit brought forward from previous year		
5	**SURPLUS OF PROFIT**	439.44	497.33
	APPROPRIATIONS: (Proposed, subject to approval in AGM)		
	Transfer to Statutory Reserves 25%	109.86	124.33
	Transfer to Co-op. Education Fund	1.50	1.50
	Transfer to Common Good Fund 2%	8.79	9.95
	Transfer to staff Benefit Fund 2%	8.79	9.95
	Transfer to Building Fund 10%	43.94	24.87
	Proposed Dividend @ 20.00% (on share capital)	223.52	221.71
	Transfer to Provision for Income Tax	-	-
	Balance carried over to Balance Sheet	-	-
	Investment Fluxuation Reserve	25.00	-
	Appropriation Balance Transferred to General Reserve	18.04	105.02
	TOTAL:	439.44	497.33

Disclouser of Information as per RBI Circular

Sl.No.	Particulars	AFS	HTM	HFT	31.03.2024	Rs. In lakhs 31.03.2025
1	Capital on Risk Asset Ratio				21.43%	21.28%
2	Movement of CRAR				21.43%	21.28%
3	Investments					
	Central / State Government Securities					
	i)Face Value	730.00	5150.00	2000.00	9,348.68	7,880.00
	ii) Book Value	738.71	5160.29	1993.53	9,340.41	7890.55
	Other Investments					
	i) Face Value				0.20	0.20
	ii) Book Value				0.20	0.20
	SBI Liquid Fund (Mutual Funds)				10.00	-
4	Advances against Real Estate,construction,Business,Housing					
	The Bank has Given advances on security of personal immovable properties. The bank has given composite loans for construction,repairs of propertis and business				Nil	Nil
5	Advances against Shares & Debentures				Nil	Nil
6	Advances to Directors, their relatives companies / firms in which they are interested				Nil	Nil
7	Cost of Deposits : Average Cost of Deposits				5.57%	7.14
8	NPA 's					
	i) Gross NPA				1,172.07	1384.56
	ii) Net NPA				-	-
	i) Percentage of Gross NPA				5.20%	5.84
	ii) Percentage of Net NPA				-8.54%	-8.08
9	Profitability					
	i) Interest Income as a percentage of Working Funds				10.62%	10.65
	ii) Non Interst Income as a percentage of Working Funds				0.26%	0.08
	iii) OperatingProfit as a percentage of Working Funds				3.57%	2.40
	iv) Returns on Assets				10.62%	11.49
	v) Business (Deposits + Advances) per employee				505.01	514.66
	vi) Profit per employee				4.85	4.53
10	Provisions made towards NPA's, Depreciation in investments					
	i) NPA's				2,854.63	3,054.64
	ii) Standared Assets				111.60	111.6
11	Movement in Provisions					
	i) NPA's				2,854.63	3,054.64
	ii) Standared Assets				111.60	111.60
12	DICGC Premieum Paid Up to 31/03/2023				40.05	39.83
13	SLR Investments					
	a) Central Government Securities				349.49	1145.76
	b) State Government Securities				8,990.92	6744.78
	c) AP State Co-operative Bank Ltd.,				1,184.99	1034.99
	d) Dist.Co-operative Bank Ltd.,				1,188.93	770.74
	Non SLR Investments				2.76	2.76
	e) Other Bank Deposits				1,191.36	1,052.80
14	Previous years figures have been regrouped/ rearranged where ever necessary					

Sd/- A.Sivakumar, B.Com., Managing Director	Sd/- K.Jayachandra Reddy Chairman	Sd/- Sagar Sankar Associates, Chartered Accountants /Auditor